క్లుప్తంగా

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి


రాంపూర్‌లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి

అల్లాదుర్గం(మెదక్): పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపూర్, అప్పాజీపల్లి గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో పేదలకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకం అమలులో లేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేషారెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, సాయిలు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం పట్టణ యూత్ అధ్యక్షుడిగా శివ


నూతన కమిటీ సభ్యులు

మెదక్‌జోన్: రజక సంఘం మెదక్ పట్టణ యూత్ అధ్యక్షుడిగా బక్కవారి శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని మడేలేశ్వర ఆలయంలో ఆదివారం యువజన రజక సంఘ సభ్యులు సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ యూత్ అధ్యక్షుడిగా బక్కవారి శివ, ఉపాధ్యక్షులుగా చౌదరి నవీన్, చౌదరి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా విజయ్, క్యాషియర్‌గా బి. శివ, కార్యదర్శులుగా భాను, గాంగేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా లైన్ శివ కుమార్‌లను ఎన్నికయ్యారు. ఈ క్యాక్రమంలో ముఖ్య అతిథులుగా రజక సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డిపేట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ నారాయణ

చిన్నశంకరంపేట(మెదక్): వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ముద్రించిన తెలుగు పంచాంగ క్యాలెండర్‌ను ఎస్‌ఐ నారాయణగౌడ్ ఆవిష్కరించారు. ఆదివారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి నీల శ్యామ్, సప్తయిక్ జిల్లా ప్రముఖ్ రవీందర్, బజరంగ్‌దళ్ ప్రకాండ కన్వీనర్ విశ్వనాథ సతీష్, శ్రీనివాస్, యశ్వంత్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ


చీకోడ్‌లో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

పాపన్నపేట(మెదక్): మండలంలోని కొంపల్లి, చీకోడ్, కొత్తలింగాయపల్లి, మల్లంపేట, అమ్రియా తండా, ముద్దాపూర్ గ్రామాల్లో ఆదివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి బీఆర్‌ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మంజుల, శ్రీకాంత్, తిరుపతి రెడ్డి, సరస్వతి, దత్తురాజ్, దానయ్య, పోలీస్ సంగప్ప, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

పబ్బతి హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని కొచ్చెరుతండాలో పబ్బతి హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తండావాసులు శ్రీనునాయక్, రంజిత్, రెడ్యా. తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా రామమయం

- వైభవంగా రాములోరి కల్యాణోత్సవం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు

జిల్లా వ్యాప్తంగా ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ఆయా గ్రామాల్లో మేళతాళాలు, పురోహితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కల్యాణం కనులపండువగా జరిగింది. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యాన్ని పోసి మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థ ప్రసాదాల స్వీకరణ అనంతరం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. పలు హనుమాన్ దేవాలయాల్లో చదనం వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం సీతారాముల శోభాయాత్రను మేళ తాళాల మధ్య నిర్వహించారు.


నర్సాపూర్‌లో కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


పాపన్నపేట(మెదక్): పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఏడుపాయల ఉద్యోగులు


మనోహరాబాద్(తూప్రాన్): లింగారెడ్డిపేట్‌లో..


రామాయంపేట(మెదక్): అక్కన్నపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న రామ భక్తులు


శివ్వంపేట(నర్సాపూర్): గూడూర్‌లో సీతారామ చంద్రస్వామి విగ్రహాల ఊరేగింపు


హవేళఘణాపూర్(మెదక్): సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు


కొల్చారం(నర్సాపూర్): రంగంపేట హనుమాన్ దేవాలయం వద్ద..


పెద్దశంకరంపేటలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి


టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో శోభాయాత్ర


వెల్దుర్తి(తూప్రాన్): శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న చిన్నారులు


తూప్రాన్‌లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కమిషనర్ గణేశ్ దంపతులు


కౌడిపల్లి(నర్సాపూర్): సీతారాముల కల్యాణంలో భక్తులు


నర్సాపూర్ రూరల్: సీతారాంపూర్‌లో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు


పాపన్నపేట(మెదక్): లక్ష్మీనగర్‌లో సీతారాముల కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే రోహిత్‌రావు


చిలప్‌చెడ్(నర్సాపూర్): రాందాస్‌గూడలో ..

ఘనంగా వేంకటేశ్వరస్వామి జాతర


జాతరలో బండ్ల ఊరేగింపు

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేటలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆదివారం వేంకటేశ్వరస్వామి జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి గుట్ట చుట్టూర బండ్లను ఊరేగించారు. గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేంకటేశ్వర స్వామికి పూజలు చేశారు. జాతరలో కుకునూరి ధర్మారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పద్మవ్యూహం అందరినీ ఆకట్టుకుంది.



పల్లకీ బహూకరణ

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో కొలువైన కొదండరామస్వామి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా మొదటి రోజు కోదండరామస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన శేరిపల్లి రాములు స్వామివారికి పల్లకీని ఆలయానికి అందజేశారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

జిల్లా వ్యాప్తంగా ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


నిజాంపేటలో జెండా ఎగురవేసిన నాయకులు


రామాయంపేట(మెదక్): దామరచెరువులో..


నార్సింగిలో జెండాను ఆవిష్కరించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి


నర్సాపూర్‌లో పార్టీ జెండా ఎగురవేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత


పీర్లపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): రాజ్యాంగం పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని ధర్మారం, పీర్లపల్లి, ఇటిక్యాల గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణ కోసమే కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాజీ ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, కరుణకర్, ఆయూబ్, మునీర్, మల్లేశం, క్రాంతి పాల్గొన్నారు.

కుకునూరుపల్లి మండలంలో...

కొండపాక(గజ్వేల్): మండల కేంద్రమైన కుకునూరుపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు


రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని మార్చే దిశగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూస్తోందంటూ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మాత్‌పల్లి గ్రామంలో కూడా కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు.

ఆటోను ఢీకొన్న ట్రాక్టర్
తప్పిన ప్రమాదం

కౌడిపల్లి(నర్సాపూర్): రోడ్డు పక్కన ఆగి ఉన్న ఆటోను ట్రాక్టర్ ఢీకొనడంతో ఆటో ధ్వంసం కాగా ట్రాక్టర్ రోడ్డు కిందకు వెళ్లి ట్రాలీ బోల్తా పడింది. ఈ సంఘటన మండలంలోని రాయిలాపూర్ శివారులో ఆదివారం జరిగింది. బాధితుడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయిలాపూర్ గ్రామానికి చెందిన చింత శ్రీను తన పొలం వద్ద ఆటోను రోడ్డు పక్కన ఆపి పొలంలో కూరగాయలు తెంపుతున్నాడు. కాగా కొత్తపేటతండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఆటోను ఢీకొట్టడంతో ఆటో ధ్వసమైంది. ట్రాక్టర్ రోడ్డు కిందకు దూసుకుపోగా ట్రాలీ బోల్తా పడింది. ప్రమాదంలో ఎవరికి ప్రమాదం జరగలేదు.

అండగా ఉంటాం
డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కుద్దుస్(40) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

అధ్వానంగా నీటి ట్యాంకులు


నీరు లీకై వాల్వ్‌ల చుట్టూ మురుగు కూపంగా పిల్లల పార్కులోని నీటి ట్యాంకు


పట్టణంలోని ఆర్‌డీఓ ఆఫీసు పక్కన ఉన్న ట్యాంకు వద్ద వాల్వ్ నుంచి లీకవుతున్న నీరు

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ పథకం నీటి ట్యాంకుల నిర్వహణ అధ్వానంగా ఉంది. పలు ట్యాంకుల నీరు లీకవుతున్నా.. అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో నీరు గంటల తరబడి వృథాగా పోతుంది. పట్టణంలోని పిల్లల పార్కులోని ట్యాంకు వద్ద వాల్వ్ కుండీల వద్ద నీరు చాలా రోజులుగా లీకవ్వడంతో నీరు నిలిచి మురుగుమయంగా తయారైంది. కాగా ఆర్‌డీఓ ఆఫీసు పక్కన గల నీటి ట్యాంకు వద్ద వాల్వ్ నుంచి నీరు లీకవుతుంది. వాల్వ్ నుంచి నీరు లీకవ్వడంతో ట్యాంకు పరిసరాలు నీటిమయంగా మారుతుంది. ప్రజలకు శుద్ధి నీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత గల అధికారులు నీటి ట్యాంకుల నిర్వహణను పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లా అధికారులు స్పందించి సక్రమంగా ట్యాంకుల నిర్వహణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

చేగుంట(తూప్రాన్): చికిత్స పొందుతూ యువతి మృతి చెందిన సంఘటన మండలంలోని బోనాల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా భగీరథపల్లి గ్రామానికి చెందిన ఎల్లవ్వ మల్లేశం చిన్న కూతురు వరలక్ష్మి(18) శుక్రవారం పురుగుల మందు తాగింది. చికిత్స నిమిత్తం నార్సింగి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గాంధీకి తరలిస్తుండగా ఆమెమృతి చెందింది. ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు.